


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం 04-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 322 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## కామారెడ్డిలో భారీ అగ్నిప్రమాదం

## 18 షాపులు ఆహుతి




**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో శనివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇందిరాచౌక్ వద్ద గల సుమారు 18 పూలు, పండ్ల దుకాణాలు, హోటళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. రోజు మాదిరిగానే శనివారం రాత్రి చిరు వ్యాపారులు తమ దుకాణాలు మూసివేసి ఇళ్లకు వెళ్లిపోయారు.అయితే అర్ధరాత్రి 1 గంట తర్వాత ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో భారీ కుదుపు

## ఏకంగా 65 మంది సీఐలు బదిలీ

**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ పగ్గాలు చేపట్టిన తర్వాతి రోజే పోలీస్ శాఖలో ప్రక్షాళన పర్వం మొదలైంది. క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు, పారదర్శకమైన పాలనను అందించడమే లక్ష్యంగా భారీ బదిలీలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యంత్రాంగంలో మార్పులు చేర్పులు జరుగుతాయని భావిస్తున్న తరుణంలో, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కీలక నిర్ణయం వెలువడింది. కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న 65 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.




## కవిత నన్ను రూ.10 కోట్లు అడిగింది

## కేఏ పాల్ సంచలన ఆరోపణలు



**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** కల్వకుంట్ల కవిత పెట్టిన పార్టీ వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన, సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యం

# రెండు ఖాళీల్లో ఎస్టీకి అవకాశం

**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):**రాష్ట్రంలో మంత్రి వర్గంలో మార్పులు, కొత్త వారికి అవకాశం కల్పించడంపై కొనసాగుతున్న సస్పెన్స్.. మరికొన్ని రోజులు సాగనుంది. త్వరలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన ఉంటుందనే వార్తలు వస్తున్న వేళ.. అది ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగా.. సోమవారం ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య.. హస్తం పార్టీ హైకమాండ్.. అటు వైపు దృష్టి పెట్టనుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.




ఇక కేబినెట్ విస్తరణలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వారికే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అదే సమయంలో ఇప్పటికే కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రుల వ్యవహార శైలిపై హైకమాండ్ అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి.. కొత్తవారికి అవకాశం కల్పించే సూచనలు కూడా కనిపిస్తున్నాయి.

# ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం

# ఏకంగా తొమ్మిది మంది దుర్మరణం




**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** దేశ రాజధాని ఢిల్లీ లో ఆదివారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. వివేక్ విహార్ ప్రాంతంలోని ఓ నాలుగంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. భవనంలోని రెండో అంతస్తులో ఉన్న ఏసీ ఒక్కసారిగా పేలడంతో మంటలు మొదలయ్యాయి. వేడి ధాటికి మంటలు వేగంగా భవనంలోని రెండు, మూడు అంతస్తులకు వ్యాపించాయి. ఆ సమయంలో భవనంలో ఉన్న వారు బయటకు రావడానికి ప్రయత్నించినప్పటికీ, పొగ, మంటలు చుట్టుముట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# హామీల అమలే టార్గెట్



- హామీల అమలుపై సర్కార్ దృష్టి
- ఆదాయం పెంపు కోసం కసరత్తు
- నిధుల కొరతతో ఇబ్బందులు
- కీలక హామీలపై ప్రజల ఒత్తిడి
- రైతు, మహిళల డిమాండ్ పెరుగుదల
- ఉద్యోగుల సమస్యలపై అలర్ట్
- అప్పులు, భూముల వేలం యోచన
- ఎన్నికల ముందే పూర్తి లక్ష్యం
- ఆర్టీసీ సమ్మెకు చర్చల పరిష్కారం
- ఉద్యోగుల్లో సానుకూల సంకేతాలు

**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, వివిధ వర్గాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఒక్కో హామీని నెరవేర్చాలని కృతనిశ్చయంతో ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే రెండున్నరేళ్లు అవుతున్నందున సమస్యలు, హామీలను అమలు చేయాలని, ఇంకా ప్రతిపక్షాలను విమర్శించలేమనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. రెండేళ్లు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. వడ్డీలు, అసలు, ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు ఇలా వీటికి కూడా నిధులు సరిపోవడం లేదు.

దీంతో ప్రజలు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇలా కారణాలు చెబితే అంగీకరించబోరని భావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అత్యధికం అమలైనా చేయూత పింఛన్లను రూ.రెండు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసాను ఎకరానికి రూ.15వేలకు పెంచడం, కళ్యాణలక్ష్మి కింద అదనంగా తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలను ఇవ్వాల్సి ఉంది. వీటికి ప్రజల నుంచి డిమాండ్ అధికంగా ఉంది. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను వీటి గురించి ప్రజలు అడుగుతున్నారు. ప్రతిపక్షాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి. వీటితో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది, పీఆర్సీ, డీఏల అమలు చేయాల్సి ఉంది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇలా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ఉన్నాయి. వీటిని అమలు చేయాలంటే వేల కోట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడం ద్వారానే వీటి అమలు సాధ్యమవుతుందని ఒక నిర్ణయానికి వచ్చారు. వీటిని అమలు చేయడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూములను వేలం వేయడం, అప్పులు తీసుకురావడం, ఎఫ్ఆర్ బీఎం పరిధిలోకి రాకుండా అప్పులు తీసుకరావడం, ఇప్పుడున్న అప్పులను దీర్ఘకాలిక అప్పులుగా మార్చేలా చేయడం, ఇలా రకరకాల ప్రత్నామ్నాయాలపై దృష్టిపెట్టారు. మిగతాది 2 లో..

## కరీంనగర్ లో కాల్పుల కలకలం

## జ్యువెలరీ షాప్ లో భారీ దోపిడీ




**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడిన ఐదుగురు సాయుధ దుండగులు సిబ్బందిపై విచ్చక్షణారహితంగా కాల్పులు జరిపి భారీ మొత్తంలో ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది.

## గుజరాత్ వర్సిటీలో మోడీపై పాఠం




**న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం):** గుజరాత్‌లోని వడోదరలో ఉన్న ప్రఖ్యాత మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ, సోషియాలజీ విభాగంలో విప్లవాత్మక "మోదీత్వం" అనే సరికొత్త మాడ్యూల్‌ను ప్రవేశపెట్టింది. 2026 జూన్ విద్యా సంవత్సరం నుండి అమలులోకి రానున్న ఈ కోర్సును, "సోషియాలజీ ఆఫ్ పేట్రియాటిజం" అనే పేపర్‌లో అంతర్భాగంగా చేర్చారు.

# కరీంనగర్ లో కాల్పుల కలకలం.. జ్యువెలరీ షాప్‌లో భారీ దోపిడీ




న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడిన ఐదుగురు సాయుధ దుండగులు సిబ్బందిపై విచ్చక్షణారహితంగా కాల్పులు జరిపి భారీ మొత్తంలో ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది.

విషమంగా ఒకరి పరిస్థితి..

అందిన సమాచారం ప్రకారం ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాప్‌ను తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లే లో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైకులపై వచ్చిన ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన షాపు సిబ్బందిపై దుండగులు తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బంది ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఈ క్రమంలోనే షాపులోని విలువైన నగలను దుండగులు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దుండగులు మొత్తం 30 రౌండ్ల కాల్పులు జరిపినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. షాపులోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

అంతరాష్ట్ర ముఠా పనేనా..?

ఈ దోపిడీకి పాల్పడింది అంతరాష్ట్ర ముఠా పనేనా అని పోలీసులు అనుమానిస్తున్నారు. ముందుగా రెక్కీ నిర్వహించి అదును చూసి ఎటాక్ చేశారా లేదా అప్పటికప్పుడు దోపిడీకి పాల్పడ్డారా అనేది తెలియాల్సి ఉంది. మరో వైపు దోపిడీ ముఠాకు స్థానికులు ఎవరైనా సహకరించారా అనే కోణంలోనూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఘటనా స్థలానికి కొద్ది సేపటి క్రితమే సీపీ చేరుకున్నారు.

ఉలిక్కిపడిన నగరం..

క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పట్టపగలు, జనం రద్దీగా ఉండే ప్రాంతంలో తుపాకులతో జరిగిన ఈ దోపిడీ ఘటన కరీంనగర్‌లో పెను సంచలనం సృష్టించింది. దోచుకెళ్లిన నగలు ఎంత మొత్తంలో ఉంటాయనేది అధికారులు ఇంకా నిర్ధారించాల్సి ఉంది.

# గుజరాత్ వర్సిటీలో మోడీపై పాఠం



న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): గుజరాత్‌లోని వడోదరలో ఉన్న ప్రఖ్యాత మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ, సోషియాలజీ విభాగంలో విప్లవాత్మక “మోదీత్వం” అనే సరికొత్త మాడ్యూల్‌ను ప్రవేశపెట్టింది. 2026 జూన్ విద్యా సంవత్సరం నుండి అమలులోకి రానున్న ఈ కోర్సును, “సోషియాలజీ ఆఫ్ పేట్రియాటిజం” అనే పేపర్‌లో అంతర్భాగంగా చేర్చారు. ముఖ్యంగా బి.ఎ నాలుగో సంవత్సరం, ఎం.ఎ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం నాలుగు క్రెడిట్ల కోర్సుగా దీనిని రూపొందించారు. ఈ మాడ్యూల్ ద్వారా విద్యార్థులు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వ శైలిని కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా, సామాజిక శాస్త్ర దృక్పథంతో అధ్యయనం చేసే అవకాశం కలుగుతుంది. ఈ కోర్సు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, మోడీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన డిజిటల్ ఇండియా వంటి కీలక పథకాలు, వాటి పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, మరియు వరుస ఎన్నికల విజయాల వెనుక ఉన్న సామాజిక సమీకరణాలను లోతుగా విశ్లేషిస్తుంది. “మోదీత్వం”తో పాటు “సోషియాలజీ ఆఫ్ భారత్”, “హిందూ సోషియాలజీ” వంటి ఇతర కొత్త మాడ్యూళ్లను కూడా సిలబస్‌లో చేర్చారు.

# హామీల అమలే టార్గెట్..ఆదాయం పెంపుపై దృష్టి

న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, వివిధ వర్గాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఒక్కో హామీని నెరవేర్చాలని కృతనిశ్చయంతో ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే రెండున్నరేళ్లు అవుతున్నందున సమస్యలు, హామీలను అమలు చేయాలని, ఇంకా ప్రతిపక్షాలను విమర్శించలేమనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. రెండేళ్లు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. వడ్డీలు, అసలు, ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు ఇలా వీటికి కూడా నిధులు సరిపోవడం లేదు.

దీంతో ప్రజలు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇలా కారణాలు చెబితే అంగీకరించబోరని భావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అత్యధికం అమలైనా చేయూత పింఛన్లను రూ.రెండు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసాను ఎకరానికి రూ.15వేలకు పెంచడం, కళ్యాణలక్ష్మి కింద అదనంగా తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలను ఇవ్వాల్సి ఉంది. వీటికి ప్రజల నుంచి డిమాండ్ అధికంగా ఉంది. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను వీటి గురించి ప్రజలు అడుగుతున్నారు. ప్రతిపక్షాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి. వీటితో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది, పీఆర్సీ, డీఏల అమలు చేయాల్సి ఉంది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇలా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ఉన్నాయి. వీటిని అమలు చేయాలంటే వేల కోట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడం ద్వారానే వీటి అమలు సాధ్యమవుతుందని ఒక నిర్ణయానికి వచ్చారు. వీటిని అమలు చేయడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూములను వేలం వేయడం, అప్పులు తీసుకురావడం, ఎఫ్ఆర్ బీఎం పరిధిలోకి రాకుండా అప్పులు తీసుకరావడం, ఇప్పుడున్న అప్పులను దీర్ఘకాలిక అప్పులుగా మార్చేలా చేయడం, ఇలా రకరకాల ప్రత్యామ్నాయాలపై దృష్టిపెట్టారు. ఏదైనా చేసి ఎన్నికలకు ఒక ఏడాది ముందుగానే అన్నింటిని నెరవేర్చి ప్రజల ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు.

ఉద్యోగుల విషయంలో ముందే అలర్ట్?..

ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారం ప్రభుత్వం ముందే అలర్ట్ అయింది. ఇప్పటికే ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె విషయంలో వారిని సరిగా డీల్?చేయలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. సమ్మె ప్రారంభమైన రెండవ రోజే ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడంతో పరిస్థితి ఉద్రికత్తకు దారితీసింది. వెంటనే రంగంలోకి దిగిన వెంటనే వారితో చర్చలు జరపాలని, సమ్మె విరమింపచేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు. దీంతో సమస్య పరిష్కారమైంది. తాజాగా ఉద్యోగులు ఈనెల 5వ తేదీ నుంచి నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో సీఎం స్వయంగా రంగంలోకి దిగి చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారాన్ని చూపడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. దీంతో తమ నిరసనలను వాయిదా వేసుకున్నారు. లేకుంటే ఉద్యోగులు నిరసనలకు దిగితే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఇబ్బందికరంగా మారుతుందని, ప్రతిపక్షాలు ఆందోళనలను అస్త్రంగా చేసుకునే అవకాశం ఉందని ముందే గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యకు మొగ్గదశలోనే ముగింపు పలికారు. కొన్నాళ్లుగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, హెల్త్ కార్డు, డీఏలు, బదిలీల తదితర వాటికి పరిష్కారం దొరికింది. దీంతో రాష్ట్రంలోని ఉద్యోగవర్గం ప్రభుత్వం పట్ల సానుకూలత వ్యక్తం చేసింది. రిటైర్డ్‌ఉద్యోగులకు సైతం వందరోజుల్లో బకాయిలు చెల్లిస్తామని ఇప్పటికే ప్రకటించారు. ఇలా అన్నివర్గాలను సంతృప్తిపర్చడం, వారి సమస్యలను పరిష్కరించడం, భరోసా కల్పించడం చేస్తున్నారు.

# కవిత నన్ను రూ.10 కోట్లు అడిగింది కేఏ పాల్ సంచలన ఆరోపణలు



న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): కల్వకుంట్ల కవిత పెట్టిన పార్టీ వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన, సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన అమెరికా పర్యటన బిజీ కారణంగా ఇన్ని రోజులు తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించలేకపోయానని పేర్కొన్నారు. తండ్రి కేసీఆర్ తో వచ్చిన విభేదాల కారణంగానే కవిత కొత్త పార్టీని స్థాపించారని పాల్ తెలిపారు. గతంలో కవిత ముఖ్యమంత్రి పదవి అడిగితే కేసీఆర్ నిరాకరించారని ఆయన వెల్లడించారు. 2008లోనే కవిత తన వద్దకు వచ్చి పార్టీ నిధుల కోసం రూ.10 కోట్లు అడిగారని గుర్తు చేశారు. అప్పట్లో తాను రూ. 15 కోట్లు ఇద్దామనుకున్నానని, కానీ కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కేసీఆర్ కోరడంతో వెనక్కి తగ్గానని కామెంట్ చేశారు. కవిత పార్టీ వల్ల ఎవరికీ మేలు జరగదని, కేవలం తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే ఆమె ఆరాటపడుతున్నారని విమర్శించారు.

మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానని కేఏ పాల్ తెలిపారు. ఈ యుద్ధం ఆగకపోతే ప్రపంచవ్యాప్తంగా 850 కోట్ల మంది ప్రజలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. డొనాల్డ్ ట్రంప్ సహా పలు దేశాల ప్రతినిధులు తన సలహాలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. తానూ అప్పులు తీసుకురాగలనని, తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేయగలనని ధీమా వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా మేధావులు, సామాన్యులు అందరూ ప్రజాశాంతి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో భారీ కుదుపు.. ఏకంగా 65 మంది సీఐలు బదిలీ




న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ పగ్గాలు చేపట్టిన తర్వాతి రోజే పోలీస్ శాఖలో ప్రక్షాళన పర్వం మొదలైంది. క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు, పారదర్శకమైన పాలనను అందించడమే లక్ష్యంగా భారీ బదిలీలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యంత్రాంగంలో మార్పులు చేర్పులు జరుగుతాయని భావిస్తున్న తరుణంలో, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కీలక నిర్ణయం వెలువడింది. కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న 65 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ రెడ్డి ఈ బదిలీలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. గత కొంతకాలంగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్న వారిని, పరిపాలనా సౌలభ్యం కోసం మరియు పనితీరు ఆధారంగా కొత్త ప్రాంతాలకు కేటాయించినట్లుగా తెలుస్తోంది.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. ఏకంగా తొమ్మిది మంది దుర్మరణం



న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): దేశ రాజధాని ఢిల్లీ లో ఆదివారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. వివేక్ విహార్ ప్రాంతంలోని ఓ నాలుగంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. భవనంలోని రెండో అంతస్తులో ఉన్న ఏసీ ఒక్కసారిగా పేలడంతో మంటలు మొదలయ్యాయి. వేడి ధాటికి మంటలు వేగంగా భవనంలోని రెండు, మూడు అంతస్తులకు వ్యాపించాయి. ఆ సమయంలో భవనంలో ఉన్న వారు బయటకు రావడానికి ప్రయత్నించినప్పటికీ, పొగ, మంటలు చుట్టుముట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్.. : స్థానిలకు సమాచారం మేరకు స్పాట్‌కు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 14 ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రెస్క్యూ టీమ్ సాహసోపేతంగా వ్యవహరించి భవనంలో చిక్కుకుపోయిన 15 మందిని సురక్షితంగా వెలికితీసింది. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తూ, మంటల్లో చిక్కుకుని తొమ్మిది మంది మృతి చెందారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

# కామారెడ్డిలో భారీ అగ్నిప్రమాదం.. 18 షాపులు ఆహుతి

మొదటి పేజీ తరువాయి



ఆ మంటలు ఒక్కసారిగా భారీ ఎత్తున చెలరేగడంతో 18 షాపులకు వ్యాపించి పూర్తిగా దగ్ధమయ్యాయి. వేసవి కాలం కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగి ఒకదాని తర్వాత మరొక షాపులకు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే షాపుల పక్కన చెత్తకుప్పకు నిప్పంటుకుని పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు మంటలు వ్యాపించి ప్రమాదం సంభవించి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మరోవైపు షార్ట్ సర్క్యూట్ ఏదైనా జరిగి ఉంటుందా అనే కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి ఘటనాస్థలికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా చూస్తామని ధైర్యం చెప్పారు. ఇందిరా చౌక్ వద్ద గత కొన్నేళ్లుగా చిరు వ్యాపారులు పూల దుకాణాలు, చిన్నపాటి హోటల్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పూల ఆర్డర్ల కోసం పువ్వులు స్టాక్ తెప్పించుకున్నట్టుగా తెలుస్తోంది. ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదంతో చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారు. జీవనోపాధి కోల్పోవడంతో తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యం రెండు ఖాళీల్లో ఎస్టీకి అవకాశం

మొదటి పేజీ తరువాయి

ఇక ఇప్పటికే మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉండగా.. మంత్రులను తప్పిస్తే మరింత మందికి అవకాశాలు రానున్నాయి. ఇక ఇప్పటికే ఉన్న 2 ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే సూచనలు ఉన్నాయి. దీంతో బాలూ నాయక్, రామచంద్రు నాయక్ వంటి వారు ఆ కేటగిరీలో మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గతేడాది రామచంద్రునాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఫైనల్ చేసినా అది అసెంబ్లీలో ఎంపిక జరగకపోవడంతో ఎటూ తేలలేదు. అంతేకాకుండా గత అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ ఆఫీసును రెడీ చేసినా ఆ ప్రక్రియ మాత్రం ముందుకు సాగలేదు.

ఇక మిగిలిన సీటు కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. కేబినెట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో వారికి అవకాశం దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా కేబినెట్ మంత్రి హోదాలో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. కేబినెట్ భేటీలకూ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను కేబినెట్‌లోకి తీసుకోవాలనే ప్రయత్నం ఎప్పటినుంచో జరుగుతుండటంతో మళ్లీ ఆయన పేరు తెరపైకి వస్తోంది.

ఇక అదే జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కొచ్చనే ప్రచారం జరుగుతున్న వేళ.. తమ ఇద్దరి ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం గమనార్హం. గతంలో వైఎస్-డీఎస్‌లాగా రేవంత్-మహేష్‌కుమార్‌గౌడ్ జోడి పని చేస్తుందని సీఎం పలు సభల్లో స్పష్టం చేశారు. దీంతో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గానే కొనసాగించనున్నట్లు తెలుస్తోంది.

ఇక కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చినప్పటి నుంచి మంత్రి పదవిపై ఆశగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా రేసులో ఉన్నారు. ఈసారి ఆయన ఆశగా కూడా ఉన్నారు. అయితే కోమటిరెడ్డి బ్రదర్స్ విషయంలో హైకమాండ్‌దే ఫైనల్ నిర్ణయం కానుంది. మంత్రి పదవి కోసం చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదాతో.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా బాధ్యతలు చేపట్టలేదు. వీరితోపాటు.. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు కేబినెట్‌లో చోటుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక ఇప్పటివరకు మంత్రులుగా ఉన్నవారిలో పలువురి పనితీరుపై కాంగ్రెస్ హైకమాండ్ అసంతృప్తితో ఉందని.. ఈ నేపథ్యంలోనే ఒకరిద్దరికి కేబినెట్ నుంచి ఉద్వాసన పలికి.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకువస్తారనే చర్చ జరుగుతోంది. అదే జరిగిందే.. ఎవరినైతే తొలగిస్తారో.. అదే సామాజిక వర్గం నుంచి ఇంకొకరికి అవకాశం కల్పించనున్నారు. ఇక కీలక శాఖలు కూడా ఒకరి నుంచి మరొకరికి మార్చే అవకాశాలు కూడా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.

హోం మంత్రిత్వ శాఖను ఒక సీనియర్ మంత్రికి అప్పగించే అవకాశాలు ఉన్నాయని.. ఇతర శాఖల్లో కూడా కొన్ని మార్పులు, చేర్పులు ఉంటాయని తెలుస్తోంది. అయితే ఒక శాఖను మార్చితే.. దాన్ని సర్దుబాటు చేసేందుకు చాలా మార్పులు చేయాల్సి వస్తుందని.. అలా చేయడం వల్ల మరింత గందరగోళం తలెత్తుందనే భయాల నేపథ్యంలో ఆ ప్రయత్నం జరగకపోవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం దృష్టిపెట్టేందుకు కాస్త సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

# విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే నీ దగ్గర పెట్టుకున్నావా?.. సీఎంకు కేటీఆర్ లేఖ



న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): ఫీజుల రీయింబర్స్‌మెంట్‌ను రద్దు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 7ను తీసుకువచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రద్దు చేసేలా మీరు చేస్తున్న కుట్ర భయంకరమైనదంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎంకు కేటీఆర్ లేఖ రాశారు. రెండున్నరేళ్ల అసమర్థ పాలనలో ఇప్పటికే విద్యావ్యవస్థ కుప్పకూల్చి క్షమించరాన్ని పాపాన్ని మూటగట్టుకున్నారని ఇప్పుడు మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు వేస్తున్న కుటిల ఎత్తుగడ తెలంగాణ సమాజానికి అర్థమైపోయిందన్నారు. ఈ జీవో వచ్చిన క్షణం నుంచి విద్యార్థులకే కాదు, లక్షలాది మంది నిరుపేద తల్లిదండ్రులకు కూడా కంటిమీద కునుకు కరువైందని పిల్లల భవిష్యత్తుపై గంపెడాశలు పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలు మీ ప్రభుత్వ దిక్కుమాలిన చర్యలు నీళ్లు జల్లుతున్నాయని ఆరోపించారు. గురుకులాలలో ఇప్పటికే 142 మంది పిల్లలు చనిపోయారని వేలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతూనే ఉన్నారని విమర్శించారు.

వైఎస్సార్ స్కీమ్ కేసీఆర్ కంటిన్యూ: ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ సీఎం వైఎస్సార్ మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రాజకీయాలకు అతీతంగా కేసీఆర్ తన హాయంలో కొనసాగించారని గుర్తు చేశారు. గతంలో మీ సొంత పార్టీ ప్రభుత్వం అమలు చేసిన ఫీజుల పథకానికి తూట్లు పొడవడానికి మీకు సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే నీ దగ్గర పెట్టుకున్నావా? రేవంత్ అని ప్రశ్నించారు. దుర్మార్గమైన జీఓ 7ను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని లేదంటే విద్యార్థి లోకం గర్జిస్తే రోడ్లపై తిరగలేరని గుర్తుపెట్టుకోండంటూ హెచ్చరించారు. రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టేలా తెచ్చిన చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు మిమ్మల్ని, మీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల అంశంలో గవర్నమెంట్ కీలక నిర్ణయం..

న్యూస్ డెస్క్, 03 మే (ఇది కద నిజం): : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి ప్రమోషన్లతో పాటు ఉద్యోగుల సర్దుబాటు ప్రక్రియను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను నేడు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించింది. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్ శాఖతో పాటు అన్ని హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ లో గెజిటెడ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించింది. లోకల్ క్యాడర్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన కొత్త ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ చట్టం అమల్లోకి రాకముందే ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో భవిష్యత్తులో సీనియారిటీకి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక క్లియరెన్స్ డ్రైవ్‌ను చేపట్టిన ప్రభుత్వం, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయి. పనితనాన్ని మెరుగు పరిచేలా చేస్తాయి. ఈ విషయంలో వారికి ఎలాంటి అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ-డీపీసీ విధానం అమల్లోకి తెచ్చింది. పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మరింత పారదర్శకం చేసింది. ఈ -డీపీసీ వల్ల ఏప్రిల్, ఆగస్టులో పదోన్నతులు రావాల్సిన వారికి ముందుగానే నవంబరు, డిసెంబరులో వచ్చాయి. కానీ, అన్ని స్థాయిలలో, అన్ని శాఖల్లో ఇది జరగడం లేదు. సచివాలయంలోని ఆర్థిక శాఖ, దాని పరిధిలోని హెచ్‌వోడీలు, అసెంబ్లీలో రెండేళ్ల నుంచి పదోన్నతులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వంలో పదోన్నతులు పెండింగ్‌లేని శాఖ ఒక్కటి కూడా లేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

# నరేంద్ర మోడీ పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



ఇది కద నిజం: జంగయ్య బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి . ఓట్లకోసం వేషం కట్టడం, ముగిశాక జనాల నెత్తిన భారం మోపడం ప్రధాని మోడీజీ కి వెన్నతో పెట్టిన విద్య. 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత “బండ బాదుడు” దేశ ప్రజలకు కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్. వాణిజ్య గ్యాస్ సిలిండర్ మీద ఒకేసారి రూ. 993 , 5 కిలోల మినీ సిలిండర్ మీద రూ. 549 పెంచిన ఘనత మోడీ గారికే దక్కింది. ఆరు నెలల్లో రూ.1513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది ప్రథమం. ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెంచిన మోడీ గారి ఘనకార్యానికి, వాణిజ్య గ్యాస్ ధర రూ. 3251 చేరినందుకు, ఇలాంటి అద్భుతాలకు గుర్తుగా దేశంలోని ప్రతి మ్యూజియంలో మోడీ గారి పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి.

మోడిగారు పెట్టిన వాణిజ్య మంటలు సామాన్యులకు వాతలు. బయట తినేవారి నెత్తిన గుదిబండే. విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచినట్లే. టీ స్టాల్స్, మినీ హోటల్స్ లాంటి చిన్న వ్యాపారుల జీవితాలు అగమ్య గోచరం. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాలు దండుకున్న మోదీ గారు.. ఇప్పుడు చమురు ధరలు పెరిగాయని ధరాభారాన్ని ప్రజల నెత్తిన వేయడం ఎంత వరకు న్యాయం ? కేంద్రం తక్షణం స్పందించి పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# పాత్రికేయులకు శుభాకాంక్షలు



ఇది కద నిజం: ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పాత్రికేయులకు, శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం పరిరక్షణలో స్వతంత్ర జర్నలిజం పాత్ర; జర్నలిస్టుల భద్రత అనే రెండు అంశాలు భూమికగా ఈ సంవత్సరం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుతున్నారు. తాము ప్రతి రోజూ వృత్తి రీత్యా చేసే పని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకుని జర్నలిస్టులు వ్యవహరించాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు

# అంతిర్వేది బీచ్ లో బోటింగ్ సర్వీస్ ను ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి...



ఇది కద నిజం: కోనసీమ జిల్లా అంతిర్వేది సముద్ర తీరంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ లో భాగంగా బోటింగ్ సర్వీస్ ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, రాజోలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ లు ప్రారంభించారు. అనంతరం ఇరువురు సాగరంలో బోటు షికారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పర్యాటకంగా అంతిర్వేది తో పాటు కోనసీమ జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధి పై దృష్టి సారించిందని అందులో భాగంగానే మునుపెన్నడూ లేని విధంగా పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఎంపీ హరీష్ తెలిపారు.

# మనస్థాపంతో వృద్ధురాలి ఆత్మహత్య: జోగయ్యపల్లిలో విషాదం



ఇది కద నిజం: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల నేపథ్యంలో మనస్థాపం చెందిన ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన రేగొండ మండలం జోగయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సూర సరోజన (55), భర్త దేవేందర్ మరణించడంతో తన కుమారుడితో కలిసి నివసిస్తోంది.ఆదివారం మధ్యాహ్నం సరోజన కూలి పనికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి తన కుమారుడు ఇంట్లోనే ఉండటం చూసింది. “నువ్వు పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే, మనం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి?” అంటూ ఆమె కుమారుడిని మందలించింది. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె,కోపంతో ఇంట్లోకి వెళ్లి పురుగుల మందు తాగింది.కొద్దిసేపటి తర్వాత కుమారుడు ఇంట్లోకి వెళ్లి చూడగా, తల్లి వద్ద నుండి పురుగుల మందు వాసన రావడాన్ని గమనించాడు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మధ్యాహ్నం 2:20 గంటల ప్రాంతంలో సరోజన మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు రేగొండ ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కలిగిన మనస్థాపమే ఈ ఆత్మహత్యకు కారణమని ప్రాథమికంగా నిర్ధారించి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.





## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

# భవిష్యత్ ఛాంపియన్ల తయారీకి బాటలు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభం

ఇది కద నిజం:భవిష్యత్ ఛాంపియన్ల తయారీకి వేసవి క్రీడా శిక్షణాలు బాటలు వేస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో శనివారం సాయంత్రం వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావనను పెంపొందిస్తాయి. ఇలాంటి శిబిరాల ద్వారా భవిష్యత్ ఛాంపియన్లు తయారవుతారు. సీఎం రేవంత్ రెడ్డి విద్య వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్య తీసుకున్నారని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు. హనుమకొండ స్టేడియంలో అన్ని వసతుల సౌకర్యానికి కృషి చేస్తానని తెలిపారు. టీపీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... “జిల్లా వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఘనంగా, విస్తృతంగా నిర్వహించడం సంతోషకరం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సరైన శిక్షణతో రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయి” అని తెలిపారు. జూడో అసోసియేషన్ తెలంగాణ సెక్రటరీ కైలాస్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ... “ప్రతి క్రీడాకారుడికి సరైన మార్గదర్శకత్వం, శిక్షణ అందితే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరు. ప్రభుత్వం, క్రీడా శాఖ కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం” అని పేర్కొన్నారు. వివిధ క్రీడా సంఘాల మాట్లాడుతూ... “జిల్లా వ్యాప్తంగా ఈ శిబిరాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. యువత క్రీడల వైపు మళ్లి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి” అని అన్నారు. జిల్లా యువజన క్రీడా అధికారి (డివైఎస్ఓ) కొత్త ప్రశాంత్ మాట్లాడుతూ... “జిల్లాలోని 31 క్రీడా కేంద్రాల్లో అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో శిక్షణ అందిస్తున్నాం. ఈ శిబిరాలు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే మంచి వేదిక. ఎక్కువ మంది పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి” అని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కీరా సంఘాల నాయకులు శ్యామల పవన్ కుమార్, శ్యాం ప్రసాద్, ఎర్రగట్టు స్వామి, సాంబయ్య, లిల్లీ ఫ్లోరెన్స్, గడ్డం కృష్ణమూర్తి, శ్రీధర్, యాదిరెడ్డి కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యాదగిరిగుట్ట కొండపై

# దుకాణాల టెండర్లు వద్దు రెన్యువల్ చేయండి

- అద్దె పెంచి పాత వ్యాపారులకే అవకాశం ఇవ్వాలి: వర్తక సంఘం డిమాండ్
- టెండర్ల వల్ల 500 పేద కుటుంబాలు వీధిన పడతాయి
- వేలం పెడితే ధనవంతులకే దుకాణాలు దక్కుతాయి
- దశాబ్దాలుగా నమ్ముకున్న స్థానికులను కాపాడాలి
- వసతి గదులు పెంచి ఆలయ ఆదాయం పెంచాలి



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట కొండపైన దుకాణాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీయవద్దని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వర్తక సంఘం ప్రతినిధులు కోరారు. ఆదివారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొండపైన ప్రస్తుతం ఉన్న 10 దుకాణాలపై సుమారు 114 కుటుంబాలతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మంది ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఒకవేళ దేవస్థానం అధికారులు టెండర్లు నిర్వహిస్తే, ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు, కార్పొరేట్ శక్తులు ఆ దుకాణాలను దక్కించుకుంటారని, దీనివల్ల దశాబ్దాలుగా స్వామివారిని నమ్ముకున్న స్థానిక వ్యాపారులు వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

### చట్టబద్ధంగా రెన్యువల్ చేయాలి:

రాష్ట్రంలోని అనేక ప్రధాన దేవాలయాల్లో ఏటా 33 నుండి 50 శాతం అద్దె పెంచి దుకాణాలను రెన్యువల్ చేసే విధానం ఉందని, దేవాదాయ శాఖ నిబంధనల (యాక్ట్ 30/87) ప్రకారం యాదగిరిగుట్టలోనూ ఇదే ప్రక్రియను కొనసాగించాలని వారు కోరారు. గతంలో రవాణా సౌకర్యాలు లేని సమయంలో కూడా కాలినడకన మెట్ల మార్గంలో భక్తులకు అవసరమైన పూజా సామాగ్రి, పాలు, పెరుగు, ఆహార పదార్థాలను అందిస్తూ ఎంతో కష్టపడి వ్యాపారాలు చేసుకుంటున్నామని గుర్తు చేశారు. దేవస్థానానికి ఇప్పటివరకు అద్దె చెల్లింపుల్లో ఎప్పుడూ డిఫాల్టర్లుగా ఉండలేదని, సక్రమంగా చెల్లిస్తున్నామని వివరించారు.

### స్థానికులకే ప్రాధాన్యం ఇవ్వాలి:

చిలుకూరు వంటి దేవాలయాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇస్తున్నారని, అదేవిధంగా ఇక్కడ కూడా స్థానిక నిరుద్యోగులను కాపాడాలని వ్యాపారులు కోరారు. ఇప్పటికే కొండపై పార్కింగ్, తలనీలాలు వంటి అనేక కాంట్రాక్టులు బయటి వ్యక్తుల చేతుల్లోనే ఉన్నాయని, కేవలం 10 దుకాణాలను లక్ష్యంగా చేసుకోవడం కక్ష సాధింపు చర్యేనని మండిపడ్డారు. కొండపై ఉచిత బస్సుల వల్ల దేవస్థానానికి కోట్లాది రూపాయల భారం పడుతుంటే లేని అభ్యంతరం, ఆదాయం సమకూర్చే దుకాణాల విషయంలో ఎందుకు వస్తోందని వారు ప్రశ్నించారు. టెండర్లు వేయడం వల్ల నిరుద్యోగులు లక్షలాది రూపాయల డిపాజిట్లు కట్టలేరని, చివరకు కార్పొరేట్ వ్యక్తుల వద్ద స్థానికులు కూలీలుగా మారే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### భక్తుల సౌకర్యాలపై దృష్టి పెట్టండి:


దేవస్థానానికి ఆదాయం పెరగాలంటే కొండపైన భక్తుల బస కోసం వసతి గదులు, టాయిలెట్స్ వంటి కనీస సౌకర్యాలను పెంచాలని సూచించారు. భక్తులు కొండపై బస చేస్తే ఆటోమేటిక్ గా దేవస్థానానికి, వ్యాపారులకు మేలు జరుగుతుందని తెలిపారు. సంచార వ్యాపారులు, అరిసెలు అమ్ముకునే వారు, స్వామివారి నామాలు పెట్టే వారు కూడా టెండర్ విధానం వల్ల తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పాత పద్ధతిలోనే అద్దె పెంచి రెన్యువల్ చేయాలని యాదగిరిగుట్ట వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ద్రోణి ఎఫెక్ట్.. ఈ జిల్లాల్లో వానలు.. పిడుగులు పడే ఛాన్స్..

ఇది కద నిజం : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆదివారం రోజున పలు జిల్లాలలో పిడుగులతో కూడిన వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా , పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా , తూర్పుగోదావరి, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.

ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

మరోవైపు ఆదివారం రోజున ఎండ తీవ్రతతో పాటుగా గుంటూరు జిల్లా మేడికొండూరు, పెదనందిపాడు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, తుళ్లూరు, వట్టిచెరుకూరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మరో 124 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఎండ తీవ్రత,ఉక్కపోత నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శనివారం రోజున ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 45.4 డిగ్రీలు, మార్కాపురం జిల్లా బొట్లగూడూరులో 45.1డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.



### మే నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు

మరోవైపు మే నెలలో దేశంలోని అనేకచోట్ల సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఉత్తర, మధ్య కోస్తా జిల్లాలలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకన్నా తక్కువగా ఉంటాయని.. దక్షిణ కోస్తా, రాయలసీమలో కాస్త ఎక్కువగా నమోదవుతాయని వెల్లడించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడగాలుల ప్రభావం ఉండొచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.


# సినిమా న్యూస్

## విశ్వంభరకి దారిచ్చిన పెద్ది



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, మల్లిడి వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న భారీ సోషియో-ఫాంటసీ చిత్రం విశ్వంభర విడుదలపై ఆసక్తికర చర్చలు కొనసాగుతున్నాయి. దాదాపు మూడేళ్ల నిరీక్షణ తర్వాత ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నప్పటికీ, విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా ఉండాలని మేకర్స్ పట్టుదలగా ఉన్నారు.తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని జూలై 10న విడుదల చేయాలని చిత్రబృందం ప్రాథమికంగా నిర్ణయించింది. మొదట ఈ సినిమా సమ్మర్‌లో విడుదల కావాల్సి ఉన్నా, భారీ సినిమాల పోటీ, సాంకేతిక పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం జూన్ చివర్లో రావాల్సిన కొన్ని పెద్ద సినిమాలు వాయిదా పడటంతో జూలై రెండో వారం సోలో రిలీజ్‌కు మంచి అవకాశం ఏర్పడింది.

పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో విశ్వంలోని 7 ఊర్ధ్వలోకాలు, 7 అధోలోకాలు కలిపి మొత్తం 14 లోకాల నేపథ్యం ప్రధానంగా ఉంటుంది. ఈ లోకాలన్నింటినీ కాపాడే బాధ్యతను తీసుకున్న ఒక సాధారణ వ్యక్తి పాత్రలో చిరంజీవి కనిపించనున్నట్లు సమాచారం. అతడు అతీత శక్తులతో ఎలా పోరాడాడు అన్నదే కథలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి అందిస్తున్నారు. సినిమా ఎక్కువ భాగం గ్రీన్ మ్యాట్ సెట్స్‌లో చిత్రీకరించబడగా, ప్రతి లోకానికి ప్రత్యేకమైన విజువల్ స్టైల్ ఇవ్వడానికి వీఎఫ్ఎక్స్ టీమ్ తీవ్రంగా శ్రమిస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తిగా నాణ్యతతో సిద్ధమైతేనే విడుదల చేయాలని దర్శకుడు వశిష్ట భావిస్తున్నారు. మొత్తానికి, తెలుగులో చాలా కాలం తర్వాత రాబోతున్న ఈ భారీ సోషియో-ఫాంటసీ చిత్రం చిరంజీవి కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు సమయానికి పూర్తయితే జూలై 10న బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ తన విశ్వరూపాన్ని చూపడం ఖాయం. లేదంటే సినిమా మరో కొత్త తేదీకి వెళ్లే అవకాశం ఉంది.



## పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా రాశీ ఖన్నా

గత కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అందాల నటి రాశీ ఖన్నా, ఇటీవల 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆ సినిమా ఆమెకు ఆశించిన స్థాయి విజయాన్ని అందించలేకపోయింది. అయితే, ఈ పరాజయాలకు ఏమాత్రం నిరాశ చెందకుండా, రాశీ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఆమె ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో తన విశ్వరూపాన్ని చూపించడానికి సిద్ధమైంది.వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన ముద్ర వేయాలని చూస్తున్న రాశీ ఇప్పుడు 'లుఖ్ఖే' అనే క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌తో అలరించబోతోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోలో మే 8 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. హిమాంక్ గౌర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్ పంజాబ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. అక్కడి డ్రగ్స్ మాఫియాను కట్టడి చేసే ఒక ఇంటెన్స్ పోలీస్ డ్రామాగా దీనిని రూపొందించారు. ఇందులో రాశీతో పాటు పాలక్ తివారీ ఒక కీలక పాత్రలో నటించడం విశేషం.

ఈ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రాశీ ఖన్నా తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. "ఈ సిరీస్‌లో నేను గుర్బానీ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాను. నేను ఇప్పటివరకు ఎన్నో భాషల్లో, ఎన్నో రకాల పాత్రలు చేసినప్పటికీ, ఈ గుర్బానీ పాత్ర నాకు చాలా ప్రత్యేకం. ఎందుకంటే నా మూలాలు పంజాబీలోనే ఉన్నాయి, ఈ పాత్ర కూడా పంజాబీ నేపథ్యం ఉన్నది కావడంతో నాకు ఇది సొంత ఇంటికి తిరిగి వచ్చిన అనుభూతిని ఇచ్చింది" అని ఆమె పేర్కొంది. కథలో గుర్బానీ పాత్ర చాలా బలంగా ఉంటుందని రాశీ వివరించింది. "ఈ పాత్రలో కేవలం గాంభీర్యమే కాదు, ఎన్నో ఎమోషన్స్, భిన్నమైన కోణాలు దాగి ఉంటాయి. ఒక పోలీస్ ఆఫీసర్‌గా డ్రగ్స్ మాఫియాపై పోరాడుతూనే, తన వ్యక్తిగత జీవితంలోని సంఘర్షణలను ఎలా ఎదుర్కొంటుంది అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇలాంటి ఒక ఇంటెన్స్ రోల్‌లో నటించడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది" అని రాశీ ధీమా వ్యక్తం చేసింది. మరి ఈ పంజాబీ పోలీస్ ఆఫీసర్ పాత్ర రాశీ ఖన్నాకు కెరీర్ బ్రేక్ ఇస్తుందో లేదో చూడాలి.




## ఇకపై ఆలా చెయ్యను

'పెళ్లి సందడి' చిత్రంతో టాలీవుడ్‌లోకి మెరుపుతీగలా ఎంట్రీ ఇచ్చి, తన డ్యాన్సులు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారు గుండెల్లో గూడు కట్టుకున్న యంగ్ బ్యూటీ శ్రీలీల. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ, అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేసుకుంది. శ్రీలీల అందానికి, ఉత్సాహానికి ఫిదా అయిన దర్శకనిర్మాతలు ఆమెకు వరుసగా ఛాన్సులు ఇచ్చారు. అయితే, ఇటీవల కాలంలో ఈ బ్యూటీకి అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. ఉస్తాద్ భగత్ సింగ్, రాబిన్ హుడ్, పరాశక్తి వంటి క్రేజీ ప్రాజెక్టుల్లో భాగమైనప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలు దక్కలేదు. గత కొన్ని చిత్రాలు డిజాస్టర్లుగా నిలిచినా, శ్రీలీల క్రేజ్ మాత్రం తగ్గకపోవడం విశేషం. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళంలో ధనుష్ సరసన 55వ చిత్రంలో, అలాగే హిందీలోనూ క్రేజీ ఆఫర్లతో బిజీగా ఉంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, తన లక్ష్యాన్ని వదలకుండా శ్రీలీల వైద్య విద్యను (ఎంబీబీఎస్) విజయవంతంగా పూర్తి చేసింది.

డాక్టర్ శ్రీలీలగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, ఇప్పుడు తన సినీ కెరీర్ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, భవిష్యత్తులో తాను చేయబోయే పాత్రల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఇప్పటివరకు గ్లామరస్ పాత్రలు, డ్యాన్సులతో ప్రేక్షకులను అలరించాను. కానీ ఇక నుంచి బలమైన సెంటిమెంట్ ఉన్న మంచి కుటుంబ కథా చిత్రాల్లో నటించాలని ఉంది. నటిగా నాలోని అసలైన ప్రతిభను నిరూపించుకోవడానికి అలాంటి పాత్రలు అవసరమని భావిస్తున్నాను. కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, వైవిధ్యభరితమైన కథలను ఎంచుకోవాలని నిర్ణయించుకున్నాను. అవి నన్ను నటిగా మరో లెవెల్‌కి తీసుకెళ్తాయని నమ్ముతున్నాను" అని శ్రీలీల చెప్పుకొచ్చింది. శ్రీలీల తీసుకున్న ఈ నిర్ణయం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఆమె నుంచి కేవలం డ్యాన్సులే కాదు, కన్నీళ్లు పెట్టించే పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ కూడా ఆశించవచ్చని అర్థమవుతోంది.